

ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 31-10-2025 | పేజీలు: 14

## సులుగుపల్లి జీపీ బాపుగూడెంకు బీటీ రోడ్డు, వంతెన నిర్మాణానికి,భూమిపూజ

**సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు....**


**చింతలమానేపల్లి,:అక్టోబర్ 30,(ప్రజాజ్యోతి):**

కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్: మండలంలోని సులుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల బాపుగూడెం గ్రామానికి రోడ్డు మరియు వంతెన సౌకర్యం చాలా కాలంగా లేకపోవడంతో ఆదివాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోజు రూ.63 లక్షల అంచనాతో బీటీ రోడ్డు మరియు వంతెన నిర్మాణానికిఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు భూమి పూజ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసుల సంక్షేమం కోసం వారి గ్రామాలకు రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా వారికి ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, బాపూగూడ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలి

- అధికారులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి
- ప్రకృతి విపత్తు రైతంగాన్ని తీ వ్రంగా నష్టపరిచింది
- రైతులను ఆదుకునే దిశ గా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి
- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి)**



ఈ సారి భారీ వర్షాలు కురవ డం తో ముధోల్ నియోజకవర్గ రైతంగాం తీవ్ర స్థాయిలో నష్ట పోయిందని రైతులను ఆదు కు నేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్య లు చేపట్టాలని ఎమ్మెల్యే పవా ర్ రామరావ్ పటేల్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం తుఫాన్ ప్ర భావం ఉన్నందున ప్రజలు అ ప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర సమయంలో తప్ప ప్రజలు ఇంటినుండి బయటకు రావద్దన్నారు.నది వాగు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రస్తుతం పంటలను కాపాడు కోవడానికి రైతులు ఇబ్బంది పడాల్సివస్తుందని, తడిసిన ధా న్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చే యాలన్నారు. పత్తి, ఇతరత్రా పంటల నష్ట నివారణ అంచనాలు అధికారులు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించా లన్నారు. వర్షాల వల్ల ఇండ్లు పాక్షికంగా, పూర్తి స్థాయి లో కూలి పోతే రెవిన్యూ అధికారు లకు సమాచారం అందించాలన్నారు.

## పత్తి రైతుకు 'కపాస్' కష్టాలు




- ఏజెన్సీ ప్రాంతాల్లో వేధిస్తున్న సిగ్నల్స్ సమస్యలు
- స్లాట్ బుకింగ్ కోసం తప్పని ఇబ్బందులు

వాంకిడి, అక్టోబరు :పత్తి అమ్మకాల కోసం కేంద్రప్రభుత్వం కొత్తగా తెచ్చిన కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన రైతులకు ఇబ్బందికరంగా తయారైంది. కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 3.50 లక్షల ఎకరాలకుపైగా పత్తి సాగువుతుంది. చేతికొచ్చిన పంటను మార్కెట్లో విక్రయించుకోవాలంటే ముందుగా రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి. ఇందులో రైతు పేరు, ఊరు, సర్వే నంబరు, సాగుచేసిన పంటల విస్తీర్ణం తప్పనిసరి నమోదు చేయాల్సి ఉంటుంది. తేమ 12 శాతం దాటితే సీసీఐ అసలు కొనుగోలు చేయదు. తేమ శాతమే ప్రతిబంధకంగా మారుతుందనుకుంటే ఈ ఏడాది కొత్తగా కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలనే నిబంధన రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ఇలాంటి నిబంధనలు విధించడంతో రైతులు నష్టపోయే అవకాశం ఉందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.

11లో



# కొంగుబంగారమై విరాజిల్లుతున్న ఓం కారేశ్వరాలయం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 30 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని వెంకటాద్రిపేట్ కాలనీలో గల ఓంకారేశ్వర మందిరం భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతుంది. పట్టణంలో అతి ప్రాచీనమైన ఆలయాలలో ఓంకారేశ్వర మందిరం ఒకటి ,నిర్మల్ పట్టణ సమీపంలో గల చెరువు ఒడ్డున వెలసిన ఓంకారేశ్వరుడు తనను కొలిచిన భక్తుల కోరికలను తీరుస్తూ భక్తుల పూజలు అందుకుంటూ విరాజిల్లుతున్నాడు .ప్రతి సంవత్సరం శ్రావణ, కార్తీక మాసాలలో భక్తులతో ఈ ఆలయం సందడిగా ఉంటుంది. శివరాత్రి తో పాటు పలు పర్వదినాలలో విశేష కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. ఈ ఆలయంలో ఓంకారేశ్వరునికి అభిషేకాలు కార్తీక దీప ఉత్సవాలు నిర్వహిస్తూ ఉంటారు. శివ కేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీక మాసం అని ,అందులో కార్తీక సోమవారాలలో, మాస శివరాత్రులలో స్వామిని ఆరాధించి స్వామి ఆలయంలో దీపాన్ని వెలిగించినట్టయితే స్వామి పరిపూర్ణ అనుగ్రహం సులభంగా కలుగుతుందని పండితులు చెబుతుంటారు. కావున నిర్మల్ పట్టణ ప్రజలే కాకుండా పరిసర ప్రాంత ప్రజలు ఈ ఓం కారేశ్వరస్వామి వారిని దర్శించి స్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు జరుపుకొని స్వామి అనుగ్రహాన్ని పొందాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు .నిర్మల్ పట్టణంలో ప్రాచీనమైన



ఈ ఆలయానికి ఇంకా అనేక సౌకర్యాలను కల్పించే అవసరం ఉందని, దానికి భక్తుల సహాయ సహకారాలు అవసరం కావున ఈ ఆలయానికి భక్తులు యదోచితంగా సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు.

# ఆ ఇందిరమ్మ ఇళ్ల గుత్తేదారిపై కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ రాజార్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):** సోనాల మండలం కౌఠ గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సందర్భంగా లబ్ధిదారుడిపై దా ష్టీకం చేసిన గుత్తేదారు విష యంలో కఠిన చర్యలు తీసు కున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనపై బోథ్ పోలీసు స్టే షన్‌లో ఎఫ్ ఐ ఆర్ నం. 201/ 2025 నమోదు చేసినట్లు ఆ యన పేర్కొన్నారు. గుత్తేదారు ప్రవర్తనను తీవ్రంగా పరిగణిం చి, అతన్ని ఇందిరమ్మ హౌసిం గ్ పనుల నుండి తొలగించి బ్లా క్ లిస్ట్ చేసినట్లు కలెక్టర్ వెల్ల డించారు. సదరు గుత్తేదారు చేపట్టిన ఇళ్ల నిర్మాణాన్ని నిలి పివేసి, లబ్ధిదారుల ఇళ్లు ఇతర మేస్త్రీల ద్వారా పూర్తి చేయ డానికి చర్యలు ప్రారంభించిన ట్లు తెలిపారు. గుత్తేదారులు, మేస్త్రీలు ఎవరైనా లబ్ధిదారు లపై దాష్టీకం లేదా దుర్విని యోగం చేస్తే, భవిష్యత్తులో కఠి న చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధా న్యత ఇవ్వాలని, సరఫరాదా రులు, మేస్త్రీలు రిజినబుల్ చా ర్జీలు తీసుకోవాలని సూచించా రు. ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారు లకు ఏవైనా సమస్యలు, సందే హాలు ఉన్నట్లయితే మండల తహసీల్దార్, ఎం.పి.డీ.ఓ., ఏ. ఈ. (హౌసింగ్)లను వెంటనే సంప్రదించాలని కలెక్టర్ సూచిం చారు. జిల్లాలో లబ్ధిదారుల పట్ల ఎవరైనా బెదిరింపులు, దుర్వినియోగం లేదా దాష్టీకం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించా రు.

# ఎంఎల్ఏ గానీ ఎంపీ గానీ ఓట్లప్పుడు వచ్చిన కార్యకర్తలు గానీ,మా పత్తి చేళ్లలోకి దయచేసి ఒకసారి రండీ!

**బజార్ హత్నూర్, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పరిదిలోని బజార్ హత్నూర్ మండలంలో గల గోకొండ, మోర్కండి, తదితర గిరిజన పల్లెల రైతులుఆవేదన చెందుతూ గురువారం రోజు తమ పత్తి పంటలకు మొంథా తుపాన్ వల్ల పట్టిన గతిని పత్రికల వారికి కళ్ళకు కట్టినట్లు చూపిస్తూ, ఆవేదన తో విలపిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే గానీ ఎంపీ గానీ లేదా ఎన్నికల సమయంలో ఓట్లు అడుగుటానికి వచ్చిన వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు గానీ మా పత్తి పంట చేలకు దయచేసి ఒకసారి వచ్చి చూడండి, మా మొర ఆలకించి ప్రభుత్వంకుతెలియజేసి మమ్మల్ని నష్టంల నుంచిగట్టేక్కించాలని వేడుకొంటున్నారు.కొన్ని రోజులుగా ఎటువడితే అటు దంచికోడుతున్న అకాల వర్షాలు మమ్మల్ని అన్ని రకాలుగా అతలాకుతలం చేసి ఆర్థికంగా ఛిద్రం చేసిందని రైతులు మొత్తుకొంటున్నారు.మోర్కండి రైతు వేదిక పరిలోనే సుమారుగా 2000ఎకరాలు ఆ పై పత్తి పంట దెబ్బ తిన్నట్టు అంచనాలు వేస్తున్నారు.ఈ లెక్కన మండలంలో 6 రైతు వేదిక పరిదిలు ఉంటాయి. ప్రభుత్వం పత్తి రైతులకు ప్రకృతి కలిగించిన విలయంకుఅంచనాలు కట్టింప చేసి ఆర్థికంగా అన్నం పెట్టె రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





# సోయా మరియు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 30 ,( ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల కేంద్రంలో సోయా కొనుగోలు కేంద్రాన్ని మరియు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంబించారు. సోయా కనీస మద్దతు ధర క్వింటాల్ కు రూ. 5328/- వడ్ల కనీస మద్దతు ధర క్వింటాల్ కు రూ. 2389/- లు ఉందని, రైతులు బయట మార్కెట్లో దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని సూచించారు. అకాల భారీ వర్షాల కారణంగా కల్లాల్లో ఎక్కడికక్కడ ధాన్యం తడిసిపోయి రైతులు ఆందోళన చెందుతున్న సందర్భంగా, ప్రభుత్వ మద్దతు ధరతో తడిసిన ధాన్యాన్ని, ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి నాయకులు ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, మండల అధ్యక్షులు నర్సారెడ్డి, మండల నాయకులు వీరేష్, శైలేశ్వర్,ఉమా శంకర్, శ్రీకాంత్ రెడ్డి,రాజలింగం, గంగారెడ్డి, చిన్నయ్య, రమేష్, గంగారెడ్డి, తుకారాం, భోజరాం పటేల్, సాయినాథ్, అనిల్, మహబూబ్, మురేష్ , ముత్యం, సాయి, నిరంజన్ రెడ్డి, దీక్షిత్ రెడ్డి , ఉదయ్ గౌడ్, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ యూనిటీ

**సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ని పురస్కరించు కొని 5కె రన్ పరుగు**

**నేడు ఉదయం 6 గంటలకు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ప్రారంభం**

**ప్రజలు, యువత, విద్యార్థులు ఉద్యోగులు, మహిళలు అంద రికీ ఆహ్వానం**

**పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా కొనసాగనున్న పరుగు**

**మండలాల వారీగా ర్యాలీ**

**ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజ ల్ సింగ్**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):** రన్ ఫర్ యూనిటీ పేరుతో ఆ దిలాబాద్ పట్టణంలోని ఇం దిరా ప్రియదర్శిని స్టేడియం లో నేడు ఉదయం సర్దార్ వల్లభా య్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తు న్న 5కె రన్ కార్యక్రమంలో ప్రజ లు విద్యార్థులు, యువత, ఉ ద్యోగులు, మహిళలు, పెద్ద ఎ త్తున పాల్గొని విజయవంతం చేయాలని ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ పి లుపునిచ్చారు. జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశా ల మేరకు నేడు నిర్వహించబ డుతున్న 5కే రన్ కార్యక్రమం అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ చే ఉదయం ఇందిరా ప్రదర్శిని స్టేడియం లో ప్రారంభ మై పట్టణంలోని ప్రధాన కూడ ళ్ల లైనా కలెక్టర్ చౌరస్తా, ఎన్టీ ఆ ర్ చౌక్, వినాయక చౌక్, నేతా జీ చౌక్, అంబేద్కర్ చౌక్, వర కు కొనసాగి తిరిగి అదే మార్గం లో ఇందిరా ప్రియదర్శిని స్టేడి యంలో ముగుస్తుందని తెలిపా రు. జాతీయ సమగ్రత ఐక్యత ను కాపాడే విధంగా నిర్వహిం చే ఈ పరుగు కార్యక్రమంలో ప్ర తి ఒక్కరూ పాల్గొని విజయ వంతం చేయవలసిందిగా పిలు పునిచ్చారు. పట్టణంలోని వన్ టౌన్, టూ టౌన్, మావల, సా యుధ పోలీసు దళం, జిల్లా పో లీసు కార్యాలయం సిబ్బంది ప్ర త్యేకంగా పాల్గొంటూ పరుగున విజయవంతం చేస్తున్నారని తె లిపారు. అదేవిధంగా జిల్లావ్యా ప్తంగా ఉన్న వివిధ పోలీస్ స్టే షన్ ల పరిధిలో ప్రజలు, యు వత యూనిటీ ర్యాలీలో పాల్గొ ని విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లాలో పంట ధాన్యాల కొనుగోలు ప్రక్రియను ప్రారంభం

**కలెక్టర్ అభిలాష అభినవ్.**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 30 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాలో పంట ధాన్యాల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 317 వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించామని అన్నారు. నేటి వరకు జిల్లాలో 10 సోయాబీన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. మొక్కజొన్న కేంద్రాలను ప్రారంభించడంతోపాటు, ఈరోజు వరకు మొత్తం 29 వేల 100 క్వింటాళ్ల మొక్కజొన్న పంటను రైతుల నుంచి కొనుగోలు చేశామని పేర్కొన్నారు. వివిధ ఏజెన్సీల ద్వారా అన్ని పంటల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు, రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. రైతులు తమ పంటను ప్రభుత్వం నిర్దేశించిన తేమశాతం వచ్చాక అమ్మాలని చెప్పారు. దీని ద్వారా ప్రభుత్వ అందించే పూర్తి మద్దతు ధర అందుతుందని తెలిపారు. రైతులు తమ పంటను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుని నష్టపోవద్దని కలెక్టర్ ఈ ప్రకటన ద్వారా తెలిపారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మౌలిక వసతులు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):** జిల్లాలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చ దువుతున్న విద్యార్థులకు నా ణ్యమైన విద్యతో పాటు మౌలి క సదుపాయాలు అందించేం దుకు అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారుల ను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన ఈ ఎం ఆర్ ఎస్ ప్రిన్సిపాల్స్, అధికారు లతో జిల్లా స్థాయి కమిటీ స మావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన వసతులు కల్పించాలని సూ చించారు. పాఠశాలల్లో సెల్ ట వర్స్ ఏర్పాటు చేయడం ద్వా రా డిజిటల్ క్లాసులు, ఆన్లైన్ పాఠాలు నిర్వహించేందుకు చ ర్యలు తీసుకోవాలని సూచిం చారు. విద్యార్థుల్లో భాషా, గణి త నైపుణ్యాల అభివృద్ధికి ప్ర త్యేక శ్రద్ధ చూపాలని సూచిం చారు. శుక్రవారం (నేడు) సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "నేషనల్ యూని టీ డే" నిర్వహించి, "నశా ముక్త భారత్" ప్రతిజ్ఞను విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది అందరూ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వి ద్యార్థికి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చే యాలని, సుమారు 480 మం ది విద్యార్థులకు ఆర్ బి ఎస్ కె టీమ్‌ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీ సుకోవాలని, ఆరోగ్య సమస్య లు ఉన్నవారిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశిం చారు. అత్యవసర సమయా ల్లో అంబులెన్స్ సేవలు అందు బాటులో ఉంచాలని సూచిం చారు. జిల్లా స్థాయి కమిటీ నే షనల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (ఎన్ ఈ ఎస్ టి ఎస్) మార్గదర్శ కా లకు అనుగుణంగా పని చేయా లని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ స లోని చబ్రా, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ, డిఆర్డీఓ ర వీందర్, జిల్లా వైద్య ఆరోగ్య అ ధికారి నరేందర్ రాథోడ్, ఇంట ర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, భూగర్భ జలశా ఖ అధికారి శ్రీవల్లి, ఈ ఎం ఆర్ ఎస్ ప్రిన్సిపాల్స్ ఆంజనేయు లు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి సీజేఐ బి ఆర్ గవాయ్ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ పై కేసు ఎందుకు నమోదు చేయ డం లేదు




**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి బి ఆర్ గోవా పై దాడి చేసిన వారిని శిక్షించని కారణంగా నిరసిస్తూ నవంబరు 1న చలో హైదరాబాద్ నిర్వ హించ తలపెట్టినట్లు ఎమ్మా ర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇ న్చార్జ్ ముక్కెర ముఖేష్ మాది గలు తెలిపారు. చలో హైదరా బాద్ కార్యక్రమంలో ప్రతి ఒక్క రూ పాల్గొని విజయవంతం చే యాలని కోరారు. అదిలాబాద్ జిల్లా కేంద్రం లో షెడ్యూల్ కు లాల బాలుర వసతి గృహం లో జరిగిన సమావేశం లో వారు పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి బి.ఆర్ గవాయి పై జరి గిన పాశవిక దాడిని నిరసిస్తూ "పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దళితుల ఆ త్మగౌరవ మహా సభ" ద్వారా దళితుల ఆత్మ గౌరవాన్ని ప్రపం చానికి చాటిచెప్పడానికి మాది గ, దళిత విద్యార్థులారా లక్షలా దిగా తరలిరండి అని కోరారు. దాడి చేసిన వ్యక్తిపై ఇప్పటి వ రకు ఎలాంటి కేసు నమోదు చే యకపోవడం, సుమోటో కేసు గా తీసుకోకపోవడం అంటే ద ళితులపై జరిగే దాడులను ఆ మోదించడమే అని ఆరోపిం చారు. ఆత్మగౌరవానికి మిం చిం ది ఏది లేదని, అగ్రకుల అహం కారంతో కుట్రపూరితంగా దళి తులపై జరుగుతున్న ఇలాంటి దాడులపై దళితుల నిరసనను ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతి యుతంగా తెలియజేద్దాం అని చెప్పారు. దళితుల ఆత్మగౌరవ మహా సభకు సంక్షేమ హాస్టల్లో మాదిగ, దళిత విద్యార్థులతో సన్నహక సమావేశం నాయక త్వం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలోముక్కెర ముకేష్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు, గణేష్ మాది గ హాస్టల్ అధ్యక్షులు, దుర్గం జ్ఞానేశ్వర్, శ్రీరామ్, లోకేష్, సు శాంత్, రవితేజ ప్రసన్న, ప్రజ్వ ల్ తదితర విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సదర్ మాట్ ను సందర్శించిన అధికారులు

**ఖానాపూర్ అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ప్రమాదం అంచు నా చేరిన ఖానాపూర్ మండలంలోని మేడమ్ పల్లి గ్రామ సమీపానగల సదర్ మాట్ కెల్లాలో పెరిగిన నీటిమట్టాన్ని ఎమ్మార్వో సుజాత ఎంపీడీవో రమాకాంత్ ఎంపీ రత్నాకర్ రావులు సందర్శించి సమీక్షించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటిమట్టం ఎక్కువ ఉన్నందున పరిసర ప్రాంతాల్లో జాలర్లు సందర్శకులు పర్యటించరాదని కోరారు ఎప్పటికప్పుడు సదర్ మాట్ పరిస్థితులను తెలియజేయాలని సంబంధిత ఇరిగేషన్ శాఖను ఆదేశించారు కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ తో పాటు ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన మండలాధికారులు



**ఖానాపూర్ అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ మండలంలోని సూర్జాపూర్ బాదనకుర్తి మందపల్లి గ్రామపంచాయతీలోని పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎమ్మార్వో సుజాత ఎంపీడీవో రమాకాంత్ ఎంపీఓ రత్నాకర్ రావులు సందర్శించారు ఇండ్ల నిర్మాణాల అనంతరం ఆ గ్రామ పంచాయతీల సెక్రటరీ సిబ్బంది తో చర్చించి గ్రామాల్లో పారిశుద్ధ పనులను పరిశీలించాలని అన్నారు అధిక వర్షాల వల్ల కలుషితం అవుతున్న డ్రైనేజీలను ఇండ్లలోని పరిసర ప్రాంతాలను శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అల్పపీడన తుఫాన్ వల్ల అకాల వర్షాలు కురవడం వాతావరణ లోపంతో కలుషితమై వివిధ రకాల వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు వైద్య సహాయ కులు ఏఎన్ఎం తోపాటు అంగన్వాడీలు ప్రజల బాగోగులను పరిశీలించాలన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులతో పాటు ఆయా పంచాయతీల సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు అనంతరం బాధపడుతూ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థుల బాగోగులను ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# నవంబర్ 13 వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా పదో తరగతి పరీక్ష ఫీజు

**జిల్లా విద్యాశాఖ అధికారి**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి) :** నవంబర్ 13 వరకు పదవ తర గతి పరీక్ష ఫీజు ఎలాంటి అప రాద రుసుం లేకుండా చెల్లించ వచ్చని జిల్లా విద్యాశాఖ అధి కారి ఒక ప్రకటనలో తెలిపారు. 50 రూపాయల అపరాధ రు సుము 29 వ తేదీ వరకు చె ల్లించ వచ్చని పేర్కొన్నారు. రూ 200 అపరాధ రుసుము తో డిసెంబర్ 2 నుండి 11 వ తేదీ వరకు, రూ 500 అపరాధ రు సుము తో డిసెంబర్ 15 నుండి 29 వరకు చెల్లించ వచ్చని పే ర్కొన్నారు. పదవ తరగతి పరీ క్ష లు రాసే విద్యార్థులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు.

# సొనాలలో వర్షం దెబ్బకు డ్రైనేజీలో పడిన కరెంటు ట్రాన్స్ఫార్మర్...



**బజార్ హత్నూర్,అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):** సోనాల మండల కేంద్రంలోనీ ప్రాథమిక పాఠశాల వద్దగల కరెంటు ట్రాన్స్ఫార్మర్ వర్షం దెబ్బకు గద్దెకూలిపోయి డ్రైనేజీలో పడిపోయింది. ఈ సంఘటన గురువారం రోజుజోరుగా వర్షం పడేప్పుడు చోటు చేసుకొని, సోనాలలోని పాత బస్ స్టాండ్ కాలనీకీ విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఈ విషయం సొనాల విద్యుత్ అధికారులకు స్థానికులు తెలుపగా, అధికారులు మాట్లాడుతూ తీవ్ర వర్షం వల్లే గద్దె కూలింది. ట్రాన్స్ఫార్మర్ లోని ఆయిల్ కూడా బయటికి వచ్చింది. కనుక ఈ రోజు పునరుద్దరణ చేయుట సాధ్యం కాదని, రేపు (శుక్రవారం)ఉదయం మరమత్తులు చేపట్టి పూర్తి ట్రాన్స్ఫర్ ను పునరుద్దరణ చేస్తామన్నారు. ప్రస్తుత విద్యుత్ అంతరాయంకు ప్రజలు సహకరించగలరని కోరారు.

# నవజాత శిశు సంరక్షణపై వైద్య సిబ్బందికి శిక్షణ

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):** నవజాత శిశు మరణాలను తగ్గించేందుకు వైద్యులు, న ర్సింగ్ సిబ్బంది అంకితాభా వంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించా రు.గురువారం సాయంత్రం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కా ర్యాలయంలో నిర్వహించిన "నవజాత శిశు సంరక్షణ" శిక్ష ణా శిబిరం ముగింపు కార్యక్ర మంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, జిల్లాలో నవజాత శిశు మరణాల రేటును సింగిల్ డి జిట్ స్థాయికి తగ్గించడం ల క్ష్యంగా ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం ప్రశంస నీ యం అని పేర్కొన్నారు. ఈ శిక్షణను ఐ సి ఎం ఆర్, ఎయి మ్స్, బిల్, మెలిండా గేట్స్ ఫౌం డేషన్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయని తెలిపారు. మూడు రోజుల పాటు సాగిన ఈ శిబిరంలో 300 మంది వై ద్యులు, నర్సింగ్ సిబ్బందికి శి క్షణ అందించారని, రాబోయే ఏడాది పాటు ఈ సంస్థలు సాం కేతిక సహాయం అందించ ను న్నాయని కలెక్టర్ వివరించారు. శిక్షణలో నవజాత శిశు పునరు ద్ధరణ, తల్లిపాలు అందించే ఉ త్తమ పద్ధతులు, శిశు సంరక్షణ కు సంబంధించిన తాజా వైద్య విధానాలపై నిపుణులు ప్రయో గాత్మకంగా అవగాహన కల్పిం చారని తెలిపారు. అనంతరం శిక్షణలో ప్రతిభ కనబరిచిన వై ద్యులు, సిబ్బందిని కలెక్టర్ ప్ర శంసిస్తూ ప్రశంసా పత్రాలు, బ హుమతులు, స్మారక చిహ్నాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. నరేంద ర్ రాథోడ్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.



# స్వేచ్ఛగా జీవించే హక్కు ప్రతి పౌరుడుకి ఉంది

**జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యు లు బాల శంకర్ కృష్ణ**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగం పౌరులకు సమానత్వం, స్వేచ్ఛ, కులం, మతం, ఆడ, మగ తేడా లేకుం డా జీవించే హక్కు కల్పించింది సాంగ్వి కే లో నిర్వహించిన పౌ ర హక్కుల దినోత్సవం సంద ర్భంగా డి వి ఎం సి మెంబర్ లు బాల శంకర్ కృష్ణ, విజయ్ కు మార్ లు అన్నారు. ఆదిలా బాద్ జిల్లా జైనథ్ మండలం సాంగ్వి కే లో పౌరహక్కుల అ వగాహన సదస్సు నిర్వహించా రు. ఈ సదస్సు లో జైనథ్ మం డల తహసీల్దార్, ఆత్రం నారా యణ, ఎంపీడీఓ మహేష్, జైన థ్ ఎస్. ఐ .గౌతమ్ , డివిఎంసి ప్రతినిధులు బాలశంకర్ కృష్ణ, విజయకుమార్ జైనథ్ మండ ల్ రేవన్యు ఇన్స్పెక్టర్ ఉల్హాస్ జాదవ్,మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ, ఎ స్టీ విజిలెన్స్ అండ్ మానిటరిం గ్ కమిటీ సభ్యులు బాలశంకర్ కృష్ణ విజయ్ కుమార్ గ్రామ ప్ర జలను ఉద్దేశించి మాట్లాడు తూ ఒక వ్యక్తి హుందాగా, గౌర వంగా ఎలాంటి ఒత్తిడి లేకుం డా స్వేచ్ఛగా, సంతోషంగా ని ర్భయంగా అద్భుతంగా ఆనం దంగా జీవితాన్ని జీవించేందు కు మానవ హక్కులు అంటరా నితనం నివారణ, భారత రా జ్యాంగం పౌరులకు సమానత త్వం, స్వేచ్ఛ, సమానంగా హ క్కులను అందరికి ఆడా, మగ, కులం మతం, లింగ బేధం లే కుండా జీవించే స్వేచ్ఛను ఇ చ్చిందని తెలిపారు. ఆర్టికల్ 19ద్వారా భారత దేశంలో ఎ క్కడైనా జీవించే హక్కు, భావా స్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 21 ఎ లాంటి వొత్తిడి కి గురి చెయ్య డం, వెట్టి చాకిరీ చేయించుకో వడం, బెదిరించడం, బల వం తంగా పని చేయించుకోవడం నేరమని గ్రామస్థులకు అవ గా హన కల్పించారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలి

**రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30,( ప్రజా జ్యోతి):** భక్తి భావంతోనే ఆధ్యాత్మికత సాధ్యమని, ప్రతి ఒక్కరు ఆ ధ్యాత్మిక భావాలను పెంపొం దించుకోవాలని రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్య రాజ్ ఉపారపు అన్నారు. కార్తీ క పౌర్ణమిని పురస్కరించుకొని ప్రతి ఏడాది ఆసిఫాబాద్ నుం డి ఆదిలాబాద్ మీదుగా పాద యాత్రగా భక్తులు పండర్ పూ ర్ కు వెళ్లే క్రమంలో గురువారం గుడిహత్నూర్ మండల కేంద్రా నికి చేరుకున్న సందర్భంగా పం డర్ పూర్ యాత్ర భక్తులకు ర త్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ద్వా రా అరటి పండ్లు పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతోనే ముక్తి లభించి మానసిక ప్రశాం తత సాధ్యమవుతుందన్నారు. తద్వారా చెడు అలవాట్లు దూ రం అవుతాయని ఆయన పే ర్కొన్నారు. దైవచింతన, ఆధ్యా త్మిక భావాలతో సమాజ శాంతి సాధ్యమవుతుందని, ప్రతి ఒ క్కరు నిత్యం దైవ నామస్మరణ చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మదినే రాహుల్, మెం గం నరేష్, తదితరులు ఉన్నా రు.

# కోలాం ఆశ్రమ పాఠశాల ఆక స్మిక తనిఖీ



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30,( ప్రజా జ్యోతి):** డిప్యూటీ డైరెక్టర్ (ఉట్నూర్) అంబాజీ జాదవ్ గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని కోలాం ఆశ్రమ పాఠశాలను ఆక స్మికంగా సందర్శించి పరిశీలిం చారు. పాఠశాలలో శానిటేషన్ పరిస్థితులు, టాయిలెట్లు, వం టగది పరిశుభ్రత, విద్యార్థుల కు అందిస్తున్న భోజనాల నా ణ్యతను ఆయన తనిఖీ చేశా రు. అలాగే స్టోర్ రూమ్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి సం తృప్తి వ్యక్తం చేశారు. అనంత రం పదవ తరగతి విద్యార్థుల తో మాట్లాడి వారి చదువు పు రోగతిని తెలుసుకున్నారు. న వంబర్ 1 నుండి ప్రతి రోజు ప రీక్షలు నిర్వహించనున్నట్లు వి ద్యార్థులకు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు నారాయణ రా వు, వార్డెన్ ప్రభాకర్, సీఆర్టీ ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో విశేష తులసీదళార్చన

**శ్రీ నివాసుని జన్మనక్షత్రం శ్రవణా నక్షత్ర ప్రయుక్త తులసీదళార్చన**

**నిర్మల్ జిల్లా వికాసతరంగిని అధ్యక్షులు డా!! దాస్యం విజయకుమార్.**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 30 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో ఇటీవల శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీ మన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి చేతులమీదుగా ప్రతిష్టించబడిన శ్రీ గోదా శ్రీ కృష్ణ ఆలయంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ నివాసుని జన్మనక్షత్రమైన శ్రవణ నక్షత్రం సందర్భంగా వైభవంగా విశేష తులసీదళార్చన నిర్వహించామని నిర్మల్ జిల్లా వికాసతరంగిని అధ్యక్షులు డా!! దాస్యం విజయకుమార్, ఆలయ నిర్వాహకులు ఒద్దిపర్తి వెంకటం మణాచార్యాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ నివాసుని జన్మనక్షత్రం శ్రవణ నక్షత్రం ఎంతో విశేషమైనదని కనుకనే గురువారం ఉదయం స్వామి వారికి విశేష అర్చనలతో పాటు శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామార్చన ,విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం ,ద్రావిడ ప్రభంధమైన తిరుప్పావై పారాయణం చేసి నివేదన ,హారతి ,మంగళాశాసనం ,శాత్తుమరై నిర్వహించి భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేసినట్లు తెలిపారు. తిరుమల తిరుపతి ఆచార్య పురుషులైన శ్రీ వీరవల్లి శ్రీ నివాస రాఘవాచార్యులు ,చిన్నజీయర్ స్వామి వారి పరిపూర్ణ మంగళా శాసనముతో ఈ ఆలయంలో శ్రీ వైష్ణవ సంప్రదాయాసారమైన అన్ని తిరునక్షత్రోత్సవములు ,ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

# కంది శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన మాజీ డిసిసి అధ్యక్షు డు సాజిద్ ఖాన్





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీలో గత కొంత కా లంగా బద్ధ శత్రువుగా ఉన్న ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కంది శ్రీనివాస్ రెడ్డి నీ మాజీ డిసిసి అధ్యక్షుడు సాజిద్ ఖాన్ గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కంది శ్రీనివా స్ రెడ్డి బామర్ది అఖిల్ రెడ్డి పెద్దకర్మ గురువారం బేల మం డలము సిర్సన్న గ్రామంలో జ రుపడంతో వారి స్వగృహానికి వెళ్లి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్నీ ప్రార్థిస్తూ వారి చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటిం చారు.అనంతరం కంది శ్రీనివా స్ రెడ్డి తో మాట్లాడుతూ అఖి ల్ రెడ్డి మరణం పట్ల సాజిద్ ఖాన్ తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కంది శ్రీనివాస్ రెడ్డి, సాజిద్ ఖాన్ ల మధ్య గ త కొంత కాలంగా పచ్చి గడ్డి వే స్తే బగ్గు మనే చందంగా ఉండే ది. కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరణకు గురికావడానికి కంది శ్రీనివాసరెడ్డి ప్రధాన కారణంగా భావించి వారు పార్టీకి దూరంగా కొంతకాలం ఉన్నారు. అంతేకాదు గత అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్లను కాదని ఆ సమయంలోనే కాం గ్రెస్ పార్టీలో చేరిన కంది శ్రీనివా స్ రెడ్డి అసెంబ్లీ టికెట్లు దక్కిం చుకోవడం వల్ల తీవ్ర నిరాశ ని స్పృహలకు లోనయ్యారు. కం ది శ్రీనివాసరెడ్డి వల్లే తమకు టి కెట్టు దక్కకుండా పోయిందని భావించి కాంగ్రెస్ పార్టీకి దూ రంగా ఉండి స్వతంత్రంగా ఎ న్నికల బరిలో నిలిచారు. దీం తో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అ భ్యర్థిగా కంది శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల బరిలో నిలిచి ఓటమి పాలయ్యారు. అసెంబ్లీ ఎన్నిక ల్లో తమ ఓటమికి కారణం సీ నియర్లైనని ఫిర్యాదు చేయడం వల్ల సాజిద్ ఖాన్ వర్గం ను కాంగ్రెస్ అధిష్టానం పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎప్పు డూ కూడా ముఖాముఖి గా కలువ లేక పోయారు. ఇటీవల కంది శ్రీనివాస్ రెడ్డి బామ్మర్ది అఖిల్ రెడ్డి గుండె పోటుతో మృతి చెందారు. అయితే సాజిద్ ఖాన్ స్వయానా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇది కాంగ్రెస్ పార్టీలో చర్చనీ యాం శంగా మారింది.

# కుండపోత వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**✦రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ**

**మంచిర్యాల ,30,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా కుండపోత వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ కోరారు .మొంథా తుఫాన్ ప్రభావంతో కుండపోత వర్షాలు కురుస్తున్న కారణంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ సూచించారు. ముఖ్యంగా దండేపల్లి, లక్షెట్టిపేట్, చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి, భీమిని, జైపూర్ మండలాల నదీ పరివాహక ప్రాంత గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. చెట్లు, కరెంటు పోల్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని, వీలైనంతవరకు బయటకు రాకుండా ఉండాలని కోరారు.



# బోథ్ అటవీ ప్రాంతంలో పులి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):** బోథ్ అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లుగా అటవీ క్షేత్ర అధికారి ప్రణయ్ ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని, ఎవరూ కూ డా అటవీ ప్రాంతంలో కి వెల్ల వద్దు అని అన్నారు. ముఖ్యం గా రైతులు వారి పంట పొలా లకు జాగ్రత్తగా వెల్ల వద్దు అని సూచించారు. గురువారం బోథ్ అటవీ ప్రాంతంలో ఆయన సి బ్బంది తో కలిసి పులి సంచా రం ను పరిశీలించి పులి సంచ రిస్తున్నట్లు నిర్ధారించారు. బోథ్ అటవీ క్షేత్రంలో పులి సంచరి స్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, అట వీ ప్రాంతంలో కి వెల్ల వద్దు అని సూచించారు. ప్రజలు ఒంటరి గా అటవీ ప్రాంతంలో కి వెల్ల వద్దని, గుంపులుగా అరుపులు చేస్తూ వెళ్లాలని సూచించారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**లక్ష్మణ చాంద, అక్టోబర్,30(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో లక్ష్మణ చాంద మండల కేంద్రంతో పాటు మండలంలోని బోరిగాం, బాబా పూర్, చింతల్ చాందా, ధర్మారం, కనకాపూర్, తిరుపల్లి, మున్ పెల్లి, వడ్యాల్, మల్లాపూర్, నర్సాపూర్ డబ్ల్యూ, పార్పల్లి, పొట్ట పెల్లి (కే ) చామన్ పెల్లి,పీచర, రాచాపూర్, కంజర గ్రామాలలోని 33 మంది లబ్ధిదారులకు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం రోజున కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, తహసిల్దార్ సరిత, మండల బీజేపీ కన్వీనర్ గాండ్ల చిన్నయ్య, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, గంగాధర్, వేణు గౌడ్, లక్ష్మణ్ మండల బీజేపీ నాయకులు వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కడెం ప్రాజెక్ట్ కు భారీగా వరద

**కడెం,అక్టోబర్30(ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా గత 2 రోజులుగా కురుస్తున్న భారీ వ ర్షాలకు కడెం ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతుంది. దీం తో అప్రమత్తమయిన ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్ట్ రెండు వర ద గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు.ఇన్ ఫ్లోగా ప్రాజెక్టులోకి 16818, క్యూసె క్కుల వరదనీరు వచ్చి చేరు తుండడంతో ప్రాజెక్టు ఒక్క గేట్ ఎత్తి ఆవుట్ ఫ్లో 16704 క్యూ సెక్కుల నీటిని దిగువనున్న గో దావరిలోకి అధికారులు వదు లుతున్నారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు,4.699 టీఎంసీలు కాగ ప్రస్తుతం నీటిమట్టం 699. 975 అడుగులు, 4.692 టీ ఎంసీలలో ప్రాజెక్ట్ నీటి సామ ర్థ్యం కొనసాగుతుంది. కడెం ప్రా జెక్టు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రవా హ ప్రాంతాలకు వెళ్లకూడదని ప్రాజెక్ట్ అధికారులు సూచిస్తు న్నారు.



# పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించేందుకు స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయా రేటింగ్.



**జన్నారం,అక్టోబర్30(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించేందుకు కేంద్ర విద్యాశాఖ స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ పథకాన్ని అమలు చేస్తుందని ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని చింతగూడ ప్రభుత్వ పాఠశాలలో ఈ పథకం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వసతి, పరిశుభ్రత, పారిశుద్ధ్యం, పర్యావరణహిత పరిసరాలు, మొక్కలు, చెట్లతో పచ్చదనంతో విలసిల్లేలా పాఠశాల ప్రాంగణాలు మేటిగా ఉండేలా ఈ విధానాన్ని ప్రారంభించిందని అన్నారు. జాతీయ స్థాయిలో ఎంపికైతే అలాంటి ప్రభుత్వ పాఠశాలలకు నగదు ప్రోత్సాహకాన్ని అందించి ప్రోత్సహించనుందని, జిల్లా స్థాయి ఎంపికకు 3 స్టార్ రేటింగ్‌కు 6 పాఠశాలలు, 4 స్టార్ రేటింగ్ కు రాష్ట్రస్థాయిలో 20, 5 స్టార్ రేటింగ్‌కు జాతీయ స్థాయిలో 200 పాఠశాలలను ఎంపిక చేయనున్నారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్దేశిత పోర్టల్‌లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. నీటి వసతి, టాయిలెట్లు, విద్యార్థులు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవడం, ప్రవర్తన మార్పు, సామర్థ్యాల నిర్మాణం(కెపాసిటీ బిల్డింగ్), నిర్వహణ, తదితర 60 అంశాలు నమోదు చేయాల్సి ఉంటుందని, నమోదు కాగానే సర్వే విజయవంతంగా సమర్పించినట్లు మెసేజ్ వస్తుందని, రేటింగ్ ప్రకారం ఫైవ్ స్టార్ వస్తే 'అద్భుతం' (ఎక్సలెంట్) అని, ఫోర్ స్టార్ వస్తే 'చాలా బాగుంది'.(వెరీగుడ్), త్రీస్టార్ వస్తే 'బాగుంది' (గుడ్) టూస్టార్ వస్తే ' సౌకర్యాలు మెరుగుపడాల్సిన అవసరం ఉంది' (నీడ్స్ ఇంప్రూవ్ మెంట్), వన్ స్టార్ వస్తే 'అతి తక్కువ' (పూర్) అనే రేటింగ్లు ఇస్తారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉత్తమ స్కోర్లు సాధించిన పాఠశాలలకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపును ఇస్తారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్ బకాయిలు విడుదల చేయకపోతే, మరొక విద్యార్థి ఉద్యమం తప్పదు

- జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం
- మంచిర్యాల జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఈదునూరి అభినవ్




**మంచిర్యాల ,30,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి):** ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని గురువారం జరిగిన జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయ వంతం అయిందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదు నూరి అభినవ్ తెలిపారు. భారత విద్యార్థి ఫెడరేషన్-(ఎస్ఎఫ్ఐ), మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా డిగ్రీ, పి.జీ, మెడికల్, ప్రొఫెషనల్, ఒకేషనల్ కళాశాలలు బంద్‌కు ఎస్ఎఫ్ఐ ఇలుపునిచ్చింది . బంద్ విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్-(ఎస్ఎఫ్ఐ), మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 6 సంవత్సరాలుగా 8,614 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రాగానే విద్యారంగంలోని సమస్యలను పరిష్కరిస్తామని, స్కాలర్షిప్స్ విడుదల చేస్తాం అని చెప్పి విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం. మోసం చేసిందని ఆరోపించారు. అంతే కాదు పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువుకునేందుకు ఆనాటి కాంగ్రెస్ పార్టీ నాయకుడు,మాజీ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో అమలు చేసిన స్కాలర్షిప్ పథకం ఇది అని చెప్పి పెండింగ్ బకాయిలు విడుదల చేస్తాము అని ఇచ్చిన మాట తప్పకుండ అమలు జరపాలని తక్షణమే పెండింగ్ లో ఉన్న 8,614 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు .దసరా సెలువులకు ముందు ప్రైవేట్ యాజమ న్యాలతో చర్చలు జరిపి 1200 కోట్లను దసరా సెలువులలో 300 కోట్లు, దీపావళి సెలువులకు ముందు 300 కోట్ల తో పాటు డిసెంబర్ నెలలో 600 కోట్లను విడుదల చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని విద్యార్థులకు న్యాయం చేయాలనీ ప్రజాపాలన ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు .స్కాలర్షిప్ , ఫీజు రియంబ ర్స్మెంట్ విడుదల చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమాలతో పాటు సిఎం ఇల్లుతో పాటు, మంత్రులను ఇండ్లను ముట్టడిలతో ప్రజాపాలన ప్రభుత్వానికి మంచి గుణపాఠంతో పాటు పోరాటాల ను ఉధృతం చేస్తామన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భరత్, మంచిర్యాల టౌన్ కార్యదర్శి హర్షవర్ధన్, సభ్యులు ప్రదీప్,విష్ణుప్రసాద్, వెంకటేష్, పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో " పెడియాట్రీషియన్" పోస్టులకు దరఖాస్తు చేసుకోగలరు

**మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత**



**మంచిర్యాల ,30,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** జాతీయ ఆరోగ్య మిషన్ కింద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లో పెడియాట్రీషియన్-3 పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు మంచిర్యాల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఒక ప్రకటనలో ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని కావున, అర్హులైన అభ్యర్థులు ఈనెల 30 నుంచి నవంబర్ 3 వరకు పని దినములలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం ఐదు గంటల లోపు అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం, ఐడిఓసి, నస్పూర్, మంచిర్యాలలో అందజేయాలని, పూర్తి వివరాలకు సంబంధిత వెబ్సైట్ https://mancherial telangana. gov.in లో సందర్శించాలని సూచించారు.




# సిరికొండలో పోలీసుల కొవ్వొత్తుల ర్యాలీ

**ఇచ్చోడ రూరల్, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):** పోలీస్ అమర వీరుల వారోత్సవాలు లో భాగంగా గురువారం రాత్రి సిరికొండ మం డల కేంద్రంలో పోలీసులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించా రు. విధి నిర్వాహణలో పోలీ సులు చేసిన త్యాగాలు మరు వలేని వని వారి స్మారకార్థం సిరికొండ ఎస్ ఐ పూజ నేతృత్వంలో ఈ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీ కి పలువురు యువ కులు, వివిధ పార్టీల నాయకు లు కూడా మద్దతు ఇచ్చి ర్యాలీ లో పాల్గొన్నారు. అమరుల ఆ త్మకు శాంతి చేకూరాలని కోరారు.

# అక్రమ కలప పట్టివేత

**జన్నారం,అక్టోబర్30(ప్రజాజ్యోతి):** విశ్వసనీయ సమాచారం మేరకు జన్నారం డివిజన్ తాళ్లపెట్ రేంజ్ లోని రేంజ్ అధికారిని సుష్మారావు ఆధ్వర్యంలో శు క్రవారం రోజున కొత్త మామిడిపల్లి గ్రామానికి చెందిన అడ్డు అలియాస్ గని శెట్టి కార్తీక్ ఇంటిలో సోదాలు నిర్వహించి అక్రమంగా నిలువ ఉంచిన కల్పన స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఎనిమిది టేకు దొంగలు లభ్యమయ్యాయని విలువ సుమారు రూపాయలు 33 వేల కు పైగా ఉంటుందని తాళ్లపేట ఎఫ్ఆర్ఓ సుష్మారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమంగా కలప నిలువ ఉంచిన,రవాణా చేసిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సోదాల్లో ఎఫ్.బి.ఓ (డాగ్ స్క్వాడ్)అనీల్, హంటర్ బృందం పాల్గొన్నా



## రేషన్ కార్డుదారులకు నాన్ ఓవెన్ సంచి పంపిణీ

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య**




**మంచిర్యాల ,30,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** నిరుపేద, అర్హులైన రేషన్ కార్డుదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని, నవంబర్ 1వ తేదీ నుండి చౌక ధరల దుకాణాలలో రేషన్ కార్డుదారులకు నాన్ ఓవెన్ సంచి అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా రేషన్ సన్న బియ్యం కొరకు ఒక వేలిముద్ర, నాన్ ఓవెన్ సంచి కొరకు ఒక వేలిముద్ర ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. ఏ చౌక ధరల దుకాణంలో రేషన్ కార్డు కలిగి ఉన్నారో అక్కడ మాత్రమే వేలిముద్రతో నాన్ ఓవెన్ సంచి ఇవ్వబడుతుందని, పోర్టబిలిటీ విదానం ద్వారా ఇతర షాపులలో రేషన్ బియ్యం పొందే వారికి నాన్ ఓవెన్ సంచి ఇవ్వబడదని, రేషన్ కార్డుదారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు

## బీజేపీ జిల్లా కార్యాలయంలో వెలుముల జగన్నాథ్ రావు సంస్మరణ సభ




**మంచిర్యాల ,30,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు వెలుముల జగన్నాథ్ రావు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో గురువారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు . ఈ సందర్భంగా జగన్నాథ్ రావు పార్టీ కి చేసిన సేవలను బీజేపీ శ్రేణులు స్మరించుకున్నారు .ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పురుషోత్తం జాజు, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పానుగంటి మధు, మొటపలుకుల తిరుపతి, వైద్య శ్రీధర్, మంత్రి రామన్న, కాశెట్టి నాగేశ్వర్ రావు, రాకేష్ రెన్వ , తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

**మందమర్రి, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి) :** సైబర్ మోసాల పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, డి.వై జి.ఎం ఐ.టి కార్పొరేట్ ఎం.శ్రీనివాస రావు అన్నారు. సైబర్ నేరాలపై జి.వి.టి.సి సమావేశ మందిరంలో గురువారం అవగాహన కార్యక్రమాల పై చర్చించారు. మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు నేషనల్ సైబర్ సెక్యూరిటీ అవగాహన నెలగా అక్టోబర్ నెలను ప్రకటించారని, దానికి అనుగుణంగా అధికారులు గనుల పై కార్మికులకు అవగాహన కల్పించాలన్నారు. ఇటీవల సైబర్ మోసాలు పెరుగుతున్నాయి అని ఆర్థిక లావాదే వీలకు సంబంధించిన ఎలాంటి వ్యక్తిగత వివరాలను అపరిచిత వ్యక్తులకు చెప్పవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ మెయిల్ సేఫ్టీ, మొబైల్ సేఫ్టీ, డిజిటల్ అరెస్ట్, మొదలగు విషయాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం సైబర్ నేరాల పై నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.వి.టి.సి మేనేజర్ శంకర్, డి.వై మేనేజర్ ఐ.టి రవి, జి.వి.టి.సి ట్రైనింగ్ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు..

## స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డ్స్ ను కూడా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి


**మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం**




**మంచిర్యాల ,30,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** సింగరేణి విశ్రాంత బొగ్గు పెన్షనర్లకు నవంబర్ నెలలో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని సిఎంపిఎఫ్ అధికారులు ఏరియా వారీగా చేసే స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో సిపిఆర్ఎంఎ మెడికల్ కార్డ్స్ ను కూడా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు సిఎంపిఎఫ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు .జిల్లా కేంద్రం లో గురువారం జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ ,కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ఉన్న రిటైర్డ్ పెన్షనర్ల సౌలభ్యం కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డిఎల్ సి ) ప్రచారంలో 4.0 నవంబర్, 2025 లో భారతదేశం అంతట 2 వేల నగరాలు, పట్టణాలలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి పెన్షనర్లకు ముఖ్యంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో సింగరేణి విశ్రాంత బొగ్గు పెన్షనర్లకు సిఎంపిఎఫ్ అధికారుల ఆధ్వర్యంలో ఉచితంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డిఎల్ సి) స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు నేడు జరిగిన మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం లో సిఎంపిఎఫ్ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు . ఈ బృహత్తర కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నమని , కానీ 80 వేల పైచిలుకు సింగరేణి విశ్రాంత బొగ్గు పెన్షనర్ల కు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ తో పాటు సింగరేణి యాజమాన్యం జారీ చేసిన కంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్డ్ మెడికేర్ స్కీం సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు రెన్యువల్ కూడా చేసే విధంగా తగిన చర్యలు తప్పక తీసుకోగలరని సీఎం పీఎఫ్ అధికారులను ఈరోజున జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశం విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు . 45 వేల మంది సింగరేణి విశ్రాంత బొగ్గు పెన్షనర్లకు, ఉద్యోగితోపాటు తన జీవిత భాగస్వామి కూడా సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్ ను కూడా మీరే లైఫ్ సర్టిఫికెట్ ఇచ్చే విధంగా చేస్తేనే వేలాది మంది బొగ్గు పెన్షనర్లకు ప్రయోజనం జరుగుతుందని లేని ఎడల విశ్రాంత పెన్షనర్లు మీ సేవ కేంద్రాల చుట్టూ తిరుగుతూ మీ సేవ కేంద్రాల యజమానులకు ఒక పెన్షనర్ కు 100 చొప్పున 45 వేల మంది హెల్త్ కార్డు పెన్షనర్లు అరకోటి రూపాయల వరకు, అదేవిధంగా 80 వేల పైచిలుకు ఉన్న విశ్రాంత పెన్షనర్లు జీవన్ ప్రమాణ్ లైఫ్ సర్టిఫికెట్ కు 1 కోటి 20 లక్షల రూపాయలను సింగరేణి వ్యాప్తంగా ఉన్న మీ సేవ కేంద్రాల యజమానుల పరం ప్రతి సంవత్సరం అవుతున్నాయని , హెల్త్ కార్డు రెన్యువల్ చేయనట్లయితే భార్య భర్తలకు వైద్య సేవలు ఆగిపోతాయని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు . అదేవిధంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డిఎల్ సి) స్పెషల్ డ్రైవ్ కేంద్రాలను మంచిర్యాల జిల్లా కేంద్రంలో, కరీంనగర్ లో మరియు హన్మకొండ లో కూడా (డిఎల్ సి) కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిఎంపిఎఫ్ అధికారులను ప్రత్యేకంగా కోరుతున్నామన్నారు . సింగరేణి విశ్రాంత పెన్షనర్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గత సంవత్సరం మీ సేవ కేంద్రాలలో జీవన్ ప్రమాణ్ లైఫ్ సర్టిఫికెట్ తీసుకోక పోవడం మూలన దాదాపు 5 వేల పైచిలుకు విశ్రాంత ఉద్యోగులకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్లు ఆగిపోయిన యనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు . ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న ,నాయకులు చెలిమెల అంజన్న, ఎస్ భీంసేన్ , ఆర్ రాజేశం ,కె బిక్షపతి, లింగయ్య, సుధీర్‌సేన్ పాల్గొన్నారు.

## 29వ జాతీయ యువజన మహోత్సవంలో జిల్లాలోని యువత తమ ప్రతిభను ప్రదర్శించాలి

**గుర్రాల హన్మంతరెడ్డి , మంచిర్యాల జిల్లా.జిల్లా యువజన , క్రీడా అధికారి**



**మంచిర్యాల ,30,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** జిల్లా యువజన మరియు క్రీడా శాఖ , మంచిర్యాల జిల్లా భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీ లో 10, జనవరి, 2026 నుంచి 12 వరకు నిర్వహించనున్న 29వ జాతీయ యువజన మహోత్సవంలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొనడానికి, రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించబడు తున్నాయని, అందులో భాగంగా మంచిర్యాల జిల్లాలోని యువత కూడా ఇందులో పల్గొని తమ ప్రతిభను చూపాలని మంచిర్యాల జిల్లా.జిల్లా యువజన, క్రీడా అధికారి గుర్రాల హన్మంతరెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. జాతీయ యువజన మహోత్సవం నేపథ్యంలో, మంచిర్యాల జిల్లా జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో 5,నవంబర్ ,2025 న ఉదయం 9. గంటల నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాటశాల, మంచిర్యాల ప్రాంగణం లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు .ఈ పోటీల్లో 15 నుంచి 29 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతీ, యువకులు పాల్గొనవచ్చని, పోటీల్లో విజేతలు రాష్ట్ర స్థాయి , అనంతరం జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు . పోటీల విభాగాల ప్రకారం డిక్లమేషన్ (భాషణ), కథారచన (స్టోరీ రైటింగ్ ), కవితా రచన ( పోయెట్రీ రైటింగ్), చిత్రలేఖనం (పెయింటింగ్), ఫోక్ సాంగ్ (గ్రూప్), ఫోక్ డ్యాన్స్ (గ్రూప్), ఇన్నోవేషన్ ట్రాక్ (సైన్స్ ప్రదర్శన/సైన్సు మేళ) విభాగాలని వివరించారు .కొన్ని ముఖ్య సూచనలను కూడా పాటించాలని ,ప్రతి యువకుడు లేదా యువతి ఒకే ఈవెంట్ లో మాత్రమే పాల్గొనాలన్నారు .పాల్గొనదలచిన యువత తప్పనిసరిగా మై భారత్ పోర్టల్ (%https://mybharat.gov.in/yuva_register%) లో నమోదు చేసుకోవాలని, గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర స్థాయిలో పాల్గొన్నవారు ఈ సంవత్సరం ఎంపికలో పరిగణనలోకి రారని, జిల్లా స్థాయి పోటీలు ముగిసిన తరువాత విజేతల జాబితా రాష్ట్ర స్థాయికి పంపబడుతుందని, రాష్ట్ర స్థాయి ఎంపికలు 10, నవంబర్,2025 నుంచి 1, డిసెంబర్ ,2025 వరకు నిర్వహించబడతాయని తెలిపారు. కావున, జిల్లాలోని యువత అందరూ తమ ప్రతిభను ప్రదర్శించడానికి వచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకొని పాల్గొనవలసిందిగా మంచిర్యాల జిల్లా యువజన మరియు క్రీడాధికారి కోరారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు

**చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (సి. ఎస్.) శశిధర్ రాజు**



**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 30 ప్రజా జ్యోతి :** ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ ప్రక్రియలో అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (సి. ఎస్.) శశిధర్ రాజు తెలిపారు. 2024- 25 రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జిల్లాలోని జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో పాటు అవకతవకలలో భాగస్వామ్యులైన రామారావు పేట గ్రామంలోని సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమానులు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణాధికారి, 8 మంది రైతులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లపై రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ జైపూర్ పోలీస్ స్టేషన్ లో 316 క్లాస్ 5, 318 క్లాస్ 4 సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నంబర్ 207/25 నమోదు చేశారని తెలిపారు. ఈ కేసులో 1 కోటి 39 లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారని, జిల్లాలో 740 ఎకరాలలో 6 వేల 322.6 క్వింటాళ్ల ధాన్యమును 8 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి 1 కోటి 39 లక్షల రూపాయలు జమ చేసినట్లుగా ఆన్లైన్ ప్యాడి ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టం లో తప్పుడు సమాచారాన్ని నమోదు చేశారని, వీటితో పాటు రవాణా ఖర్చుల కింద 1.90 లక్షల రూపాయల ట్రక్ చిట్టీలు సృష్టించి నమోదు చేశారని తెలిపారు. జైపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ. ఎస్. డి. శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ అజయ్ బాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంతి ఉద్యోగులకు పెన్షన్ తో పాటుగా మెడికల్ కార్డ్ వెంటనే రెన్యువల్ చెయ్యాలి

- **సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు**
- **జిఎం (పర్సనల్) వెల్ఫేర్ కు ఈ మెయిల్ ద్వారా వినతిపత్రం**

**మంచిర్యాల ,30,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** సింగరేణి విశ్రాంతి ఉద్యోగులకు పెన్షన్ తో పాటుగా మెడికల్ కార్డ్ వెంటనే రెన్యువల్ చెయ్యాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు జిఎం (పర్సనల్) వెల్ఫేర్ ను గురువారం కోరారు .ఈ మేరకు మెయిల్ ద్వారా ఆయనకు వినతి పత్రం పంపించినట్లు అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్ తెలిపారు . అయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో సమర్పించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల మెడికల్ కార్డ్ రెన్యువల్ చెయ్యాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో డిమాండ్ చేశామన్నారు . కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ పెన్షన్ రెన్యువల్ కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 కార్యక్రమాన్ని సింగరేణి యాజ మాన్యంతో కలసి చేపట్టిన కార్యక్రమాన్ని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ స్వాగతిస్తుందని కాని, సింగరేణి విశ్రాంతి ఉద్యోగులు ప్రతి సంవత్సరం పెన్షన్ కొరకు లైఫ్ సర్టిఫికెట్ తో పాటు సింగరేణి యాజమాన్యం జారీ చేసిన కంట్రిబ్యూటరీ పోస్ట్ ? రిటైర్మెంట్ మెడికేర్ స్కీం(సిపిఆర్ఏంఎస్) మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు రిటైర్డ్ ఉద్యోగితో పాటు భాగస్వామి కూడా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే అవసరముందని, పెన్షన్ కొరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ వారికి, సిపిఆర్ఏంఎస్ కార్డు రెన్యువల్ కొరకు సింగరేణికి సమర్పించాలని, గోదావరిఖని సిఎంపీఎఫ్ కార్యాలయ అధికారులు నిర్వహించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 కార్యక్రమంలో సిపిఆర్ఎంఎస్ కార్డు రెన్యువల్ చేసుకునే అవకాశం కల్పించాలని కోరామన్నారు . కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ వారు నిర్వహించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 స్పెషల్ డ్రైవ్ శిబిరాల్లో కొంతమంది విద్యావంతులైన సింగరేణి ఉద్యోగులను నియమించి రిటైర్డ్ ఉద్యోగుల సిపిఎర్ఎస్ కార్డు రెన్యువల్ చేయడం వలన విశ్రాంతి ఉద్యోగులకు శ్రమ తగ్గడానికి దోహద పడుతుందన్నారు . సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల తరుపున జి.యం (పర్సనల్) వెల్ఫేర్ ని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్ పంపిన ఈ మెయిల్ మెమోరాండం ద్వారా కోరారు. ఈ కార్యక్రమం లో మంతంగి లింగయ్య,లక్ష్మీనారాయణ,వంగ వెంకట్, క్రిస్టోఫర్, హుమాయూన్, రాజేశ్వరరావు,బండారి మల్లయ్య, మధుకృష్ణ, అబ్బాస్, అలీ, షబ్బీర్, అల్లి మోహన్, మరియు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొత్తగూడెం ఏరియా లోని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కూడా ఇదే అంశపై స్వయంగా జి.ఎం (పర్సనల్ ) కిరణ్ కుమార్ ను అయన కార్యాలయం లో కలిసి ఇదే విషయం పై వినతి పత్రం ఇచ్చారు .





# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం.

**బేజ్జూర్అక్టోబర్(ప్రజాజ్యోతి):** మండలంలోని రైతు వేదిక వద్ద గురువారం ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన 63 మంది లబ్ధిదారులకు మంజూరి పత్రాలను ఎమ్మెల్యే హరీష్ రావు అందజేశారు. ఇల్లు స్థలం ఉండి, ఇల్లు నిర్మించుకుంటామని దరఖాస్తు చేసుకుంటే ఇందిర ఇండ్లు మంజూరు చేసే బాధ్యత నాదన్నారు. బెజ్జూరు మండలంలో 478 ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. దశలవారీగా పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. మండలంలోని రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఈ విషయమే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. త్వరలో బెజ్జూరు మండలంలోని సోమిని, మూగ వెల్లి రోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. మండలంలోని సులుగుపల్లీ . బాపూగు డ రోడ్డుకు రూ. 65 లక్షలతో మంజూరైన, రోడ్డు కల్వర్టుకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు . ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారులు నిర్మించుకోవాలని సూచించారు. అకాల వర్షాల వల్ల పత్తి, వరి పంటలు నష్టపోయినట్లు తెలిపారు. పత్తి, వరి పంటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జూర్ తాసిల్దార్ రామ్మోహన్ రావు, బిఎస్ ప్రవీణ్ కుమార్, ఎంపీ ఓ గౌరీ శంకర్, మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతి, నాయకులు కొప్పుల దిలీప్, సామల తిరుపతి, రాకేష్, దిగంబర్, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా రెబ్బెన సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ అక్టోబర్ 30 :** వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ శ్రీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ గారు రెబ్బెన సర్కిల్ పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగా ఎస్పీ గారు మొదట పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ ఐపీఎస్ గారితో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. తదుపరి సర్కిల్ కార్యాలయ పరిసర పరిశుభ్రతను పరిశీలించి, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్ కేసుల వివరాలను సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజయ్ గారిని అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ కార్యాలయ రికార్డులను తనిఖీ చేస్తూ, ఎలాంటి కేసులు పెండింగ్‌లో లేకుండా చూడాలని, జరిగిన నేరాలను సర్కిల్ మ్యాప్‌లో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. గ్రేవ్ కేసులపై నాణ్యమైన దర్యాప్తు చేసి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మర్డర్, డౌరీ డెత్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే టెక్నికల్ సపోర్ట్ వినియోగించుకోవాలని సూచించారు. సర్కిల్ పరిధిలో గల పోలీస్ స్టేషన్లను తరచుగా సందర్శిస్తూ, ఆయా కేసులపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓలకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఎస్పీ గారు పేర్కొన్నారు.



## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా హెల్మెట్ అవేర్నెస్ బైక్ ర్యాలీ

**ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా :** అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హెల్మెట్ బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ కాంతిలాల్ లాల్ పాటిల్ ఐపిఎస్ గారు ప్రారంభించారు,ఈ బైక్ ర్యాలీలో ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ ఐపిఎస్ గారు కూడా పాల్గొన్నారు. ఈ బైక్ ర్యాలీ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ప్రారంభమై ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా సాగి తిరిగి జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద ముగిసింది.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ గారు మాట్లాడుతూ...**

- సమాజ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి. వారి త్యాగస్ఫూర్తి ప్రతి పోలీసు సిబ్బందిలో నిబద్ధతను, ధైర్యాన్ని పెంపొందిస్తుంది అని అన్నారు.
- ర్యాలీలో జిల్లా పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, యువత, మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారనీ, ప్రజల్లో ట్రాఫిక్ రూల్స్ పాటించడం, హెల్మెట్ వినియోగం మరియు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ ర్యాలీ నిర్వహించాము అని తెలిపారు




- ప్రతి రోజు జరిగే రోడ్డు ప్రమాదాలలో చాలా వరకు హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణనష్టం జరుగుతోందని తెలిపారు.
- హెల్మెట్ ధరించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాదు,అది మన ప్రాణ రక్షణకు అవసరమైన కవచంవంటిది అని,ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని తెలిపారు.
- మన కుటుంబంమన కోసం ఎదురుచూస్తుంది.మన ప్రాణాలను రక్షించడం మన చేతుల్లోనే ఉంది అని తెలిపారు. జిల్లా ఎస్పీ గారు ర్యాలీలో పాల్గొన్న పోలీస్ అధికారులైనా సిఐలకు, ఆర్ఐ లకు హెడ్ క్వాటర్ సిబ్బందికి, పోలీస్ స్టేషన్ సిబ్బందికి, యువతకి, మీడియా మిత్రులకు మరియు స్థానిక ప్రజలకు అభినందనలు తెలిపారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కాగజ్‌నగర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సైకిల్ ర్యాలీ.

**ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కాగజ్‌నగర్ పట్టణంలో సైకిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాగజ్‌నగర్ డిఎస్పి వహిదుద్దీన్ గారు ప్రారంభించారు.పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ సాగి ప్రజల్లో పర్యావరణ రక్షణపై అవగాహన తెలిపారు.

**ఈ సందర్భంగా డిఎస్పి వాహిదుద్దీన్ గారు మాట్లాడుతూ....**

పోలీస్ అమరవీరులు సమాజ భద్రత కోసం ప్రాణాలను అర్పించి మనందరికీఆదర్శప్రాయులుగా నిలిచారని,వారి త్యాగాలకు మనమందరం గౌరవం తెలిపే విధంగా ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములవ్వాలని సూచించారు. స్వచ్ఛమైన వాతావ రణం%-%సురక్షితమైన



భవిష్యత్తు అనే నినాదంతో సైకిల్ ర్యాలీ కొనసాగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సీఐలకు, ఎస్ఐలకు, పోలీస్ సిబ్బందితో పాటు,వివిధ పాఠశాలల విద్యార్థులకు, క్రీడాకారులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నందుకు కాగజ్నగర్ డిఎస్పి అభినందనలు తెలిపారు .

# విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరు ల త్యాగాలు మరువలేనివి

**సిర్పూర్ (టి) అక్టోబర్ 30,ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, డీఎస్పీ వహీదుద్దీన్ ఆదేశాల మేరకు సిర్పూర్(టి)మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సై సురేష్ ఆధ్వర్యం లో పోలీస్ అమర వీరులకు ఘన నివాళులు,! పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు,రాజకీయ నాయకుల తో కలిసి పోలీస్ అమరవీరుల స్మరణ వారోత్సవాలను పురస్క రించుకొని అట్టి సందర్భంలో అమ రవీరులకు ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించారు.ఈ క్యాం డిల్ ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ చౌరస్తా కొనసాగించారు. పోలీస్ అమరవీరుల జోహార్, జోహార్అంటూ నినాదాలుచేశారు అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ మాట్లాడుతూ! పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేవని అన్నారు. వారి సేవలను కొనియాడుతూ పోలీస్ అమరవీరులను స్మరించుకున్నా రు.పోలీస్ అమరవీరుల కుటుం బాలను ప్రగాఢసానుభూతి తెలి పారు. విధినిర్వహణలో పోలీసు లు చేసిన సేవలు మరువలేని వాని అన్నారు. పారదర్శకతతో జవాబుదారీతనంతో సేవలు అందిస్తూ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులను కోల్పోవ డం బాధాకరమనిఅన్నారు.వారు లేని లోటును జీర్ణించు కోలేని అన్నారు. ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులు త్యాగాలు మరువలేనివని వారు మాతో శాశ్వతంగా లేనప్పటికీ ఎప్పటికీ మామదిలోనే శాశ్వతంగానిలిచి ఉంటారని ఎస్సై సురేష్ అన్నా రు.విధి నిర్వహణలో అసాంఘిక శక్తుల చేతిలో ప్రాణాలు కోల్పోయి న పోలీసు సిబ్బందిని స్మరించు కుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినో త్సవం నిర్వహించుకుంటమని అన్నారు.ప్రజా శాంతి భద్రతలను కాపాడటంలో గ్రామాల్లో అసాంఘి క కార్యకలాపాల నిర్మూలనలో పోలీసులు నిరంతరం కృషి చేస్తు న్నారని ప్రజలతో సత్సంబంధాలు నెల కొల్పి,సామాజిక సేవల్లోను పోలీసులు ముందుండి విధులు నిర్వహిస్తున్నారని ఎస్సై సురేష్ అన్నారు.




## పదోన్నతి పొందిన విజయ్ ప్రసాద్ ను సన్మానించిన జిఎం రాధాకృష్ణ.


**మందమర్రి, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):** ఏరియ ఎస్.ఓ.టు.జి.ఎం ఆర్.విజయ ప్రసాద్ లను ఘనంగా సన్మానించిన జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ. జిఎం కార్యాలయంలో గురువారం జరిగిన సన్మాన కార్యక్రమంలో జిఎం రాధాక్రిష్ణ మాట్లాడుతు ఏరియాలో విధులు నిర్వహిస్తు పదోన్నతులు పొంది బదిలీ పై జి.ఎం. హెచ్.ఆర్.డి కార్పొరేట్ కు వెళ్తున్న విజయ్ ప్రసాద్ సేవలు మరువలేనివి అని కొనియాడారు. ప్రతి ఒక్క అధికారి ఉన్న స్థలం నుండి మరో స్థలంకు బదిలీ పై వెళ్లడం అనివార్యం అని అన్నారు. అనంతరం ఏరియా లోని అధికారులు జ్ఞాపికను అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జి.ఎం సేఫ్టీ రఘు కుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఏరియా హెచ్.ఓ.డిలు తదితరులు పాల్గొన్నారు.ద

## విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిఎం రాధాకృష్ణ.

**మందమర్రి, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):** ఏరియాలోని జీ.వి.టి.సి కార్యాలయంలో గురువారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ ఏరియాలకు సంబంధించిన అధికారులు హాజరు కాగా ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎం రాధాక్రిష్ణ ప్రసంగిస్తూ సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ సంస్థలతో పాటు సింగరేణి సంస్థలో కూడా 27వ తేదీ నుండి 2వ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి లోని అన్ని గనులు డిపార్ట్మెంట్లో జరుగుతాయి అని అన్నారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆదేశానుసారం 1987వ సంవత్సరంలో సింగరేణి కంపెనీలో నిఘా విభాగం (విజిలెన్స్ విభాగం) ఏర్పాటు జరిగిందని అన్నారు. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, బి. వెంకన్న ఐ.ఆర్. టి.ఎస్ ఆధ్వర్యంలో ఈ విజిలెన్స్ విభాగం పనిచేస్తుందని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యోగులందరినీ చైతన్యపరిచి అవినీతి నిర్మూలనలో అందరినీ భాగస్వాములను చేయడం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్ ఆన్ విజిలెన్స్ అవేర్నెస్ వీక్ హైదరాబాద్ నుండి వచ్చిన కిషోర్ బగాడియో అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి, కె.రాజేందర్ ఏ.జీ.ఎం శ్రీరాంపూర్, కిషోర్ బగాడియో, వి.టి.సి మేనేజర్ శంకర్ మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ ఏరియాల నుంచి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలో నీ ఖమనా గ్రామంలో కమ్యూనిటీ పోలీస్ ప్రోగ్రాం నిర్వహణ








**అసిఫాబాద్ కొమరం భీం జిల్లా:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు పోలీస్ కమ్యూనిటీ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాంకిడి సీఐ సత్యనారాయణ మరియు ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా %జ×% సత్యనారాయణ గారు మాట్లాడుతూ పోలీస్ మరియు ప్రజల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడమే పోలీస్ కమ్యూనిటీ ప్రోగ్రామ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ప్రజలు భయపడకుండా తమ సమస్యలు,ఫిర్యాదులను పోలీస్ సమీప పోలీస్ స్టేషన్ కి వచ్చి సంప్రదించాలి అని తెలిపారు. ఈ గ్రామ పరిధిలోని పత్రాలు లేని 32 వాహనాలను స్పెషల్ పార్టీ బృందం మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమన్వయంతో కలిసి స్వాధీనం చేసుకుని జరిమానా విధించారు.పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచడం, నేరాల నివారణలో ప్రజల సహకారం పొందడం,యువతలో చట్టపరమైన అవగాహన పెంపు వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు యువత పాల్గొన్నారు.

## 30 రోజులు దాటినా కూడా సమాచారాన్ని ఇవ్వని ఏపీఓ వాంకిడి మండల్ ప్రజాపరిషత్ కార్యాలయం నిర్లక్ష్యం

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, :** వాంకిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ శాఖ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ( ఏ పీ ఓ ) పై స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సమాచార హక్కు చట్టం ఆర్ టి ఐ ఏ సిటీ %-% 2005) ప్రకారం సమర్పించిన దరఖాస్తుకు 30 రోజులు గడిచినా ఇప్పటివరకు ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడం చట్టపరంగా తప్పు అని దరఖాస్తుదారు తెలిపారు. దరఖాస్తుదారు అక్టోబర్ మొదటి వారంలో వాంకిడి మండలంలో పనిమూలాలు, నర్సరీలు, లబ్ధిదారుల వివరాలు, అభివృద్ధి పనుల వివరాలు కోరుతూ ఆర్ టి ఐ దరఖాస్తు సమర్పించారు. సంబంధిత పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ( పి ఐ ఓ ) మరియు మండల్ అభివృద్ధి అధికారి ( ఎంపీడీవో) కార్యాలయానికి రశీదు సమేతంగా దరఖాస్తు అందజేయబడినప్పటికీ, ఇప్పటివరకు సమాధానం రాలేదని సమాచారం. ప్రజల అభిప్రాయం ప్రకారం, అధికారులు చట్టపరమైన బాధ్యతలను



విస్మరించడం ప్రజా నమ్మకాన్ని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. ఆర్ టి ఐ చట్టంలోని సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజులలోపు సమాధానం ఇవ్వడం తప్పనిసరి అయినా, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తుదారు మాట్లాడుతూ "సమాచారం ఇవ్వకపోవడం చట్టవిరుద్ధం. అవసరమైతే నేను మొదటి అప్పీల్ అధికారికి ( ఎఫ్ ఎహే ) ఫిర్యాదు చేస్తాను" అని తెలిపారు. స్థానికులు ఈ ఘటనపై మండిపడి ు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వ అధికారులు ప్రజా హక్కులను నిర్లక్ష్యం చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. వెంటనే సమాధానం ఇవ్వాలని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి.

**జన్నారం,అక్టోబర్30(ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం రోజున మంచిర్యాల జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి అనిత సందర్శించి వైద్య సిబ్బందికి,వైద్యులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు,వైద్య సిబ్బంది సమయ పాలన పాటిస్తూ,ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ముందుండాలని ఆదేశించారు. అదేవిధంగా జాతీయ ఆరోగ్య మిషన్ రోజువారీగా ఆరోగ్య వివరాలు నమోదు చేయాలని, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో, ఉప కేంద్రాలలో సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించి వ్యాధులు రాకుండా,ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అసంక్రమణ వ్యాధులు బిపి, డయాబెటిస్, క్యాన్సర్ ఇతర జీవనశైలిలో మార్పుల ద్వారా వచ్చే వ్యాధులు పెరుగుతున్నందున ప్రజలు జాగ్రత్త పడాలని, అదేవిధంగా తుఫాన్ ప్రభావంతో వర్షాలు పడుతున్నందున వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున కీటకజనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటివి దోమలు కుట్టడం ద్వారా వస్తాయి కావున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకునేలా, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు.



ముఖ్యంగా జాతీయ టీకా కార్యక్రమంలో భాగంగా ఫార్మసీ ఆఫీసర్లు వ్యాక్సిన్ నిలువలను ఉంచాలని, రోజువాదిగా నమోదు చేయాలని బుధవారం శనివారం ఆయా కేంద్రాల్లో 100% పిల్లలకు టీకాలు ఇప్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ కృపా బాయి, డిపిఓ ప్రశాంతి ,డి పి హెచ్ ఎన్ ఆర్ ఎస్ పద్మ జన్నారం వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు



## ఈ రోజు జైనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అమర వీరుల వారోత్సవం సందర్భంగా రిమ్స్ రక్తదాన శిబిరం నిర్వహించబడింది.

**ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా :** ఈ కార్యక్రమంలో సి.ఐ. ఈ. రమేష్ గారు, ఎస్ఐజి. రవికుమార్ గారు, ఎస్సై డి రామ కృష్ణ సిర్పూర్ యూ పోలీస్ స్టేషన్, పోలీస్ సిబ్బంది, టి.జి.ఎస్.పీ. ఫోర్స్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు సక్రమంగా పాల్గొన్నారు. పోలీస్ అమర వీరుల స్ఫూర్తిని స్మరించుకుంటూ, సమాజ సేవలో భాగంగా ఈ రక్తదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఈ రమేష్ సిఐ జైనూర్ గారు మాట్లాడుతూ రక్తదానం ఒక గొప్ప మానవతా సేవ. మనం దానం చేసే ఒక్క యూనిట్ రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడగలదు. ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానంలో పాలుపంచుకోవడం ద్వారా సమాజానికి మేలు చేయాలి. "రక్తదానం – ప్రాణదానం" అనే నినాదాన్ని అందరం ఆచరణలో పెట్టుకుందాం అని తెలిపారు.

## నేలకొరిగిన పంట పొలాలు... సందర్శించిన ఏవో..



**జన్నారం, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని పలు గ్రామాలలో అకాల వర్షాల వల్ల వరి పొలాలు నేలకోరిగాయని జన్నారం వ్యవసాయ అధికారిని సంగీత తెలిపారు.ఈ సందర్బంగా గురువారం మండలంలోని కలమడుగు,కవ్వాల్ గ్రామాలకు చెందిన పలువురి రైతుల పంట పొలాలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు మోతాదుకు మించి యూరియా వాడడం వల్ల కూడా వరి ఎత్తులో పెరిగి గాలి వానలకు నేలగొరుకుతాయని, ఒకటిన్నర యూరియా బస్తా ఒక ఎకరాకు చొప్పున వేస్తే సరిపోతుందని ఏవో వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు కే.దివ్య ఎస్.డి అక్రముల్లాహ్, పలువురు రైతులు ఉన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన గుంట శ్రీశైలం..

**మందమర్రి, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):** మందమర్రి ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్తీక్ కుటుంబ సభ్యులను కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా గుంట శ్రీశైలం మాట్లాడుతు భీమినీ మండలానికి చెందిన చిర్రం తిరుపతి కుమారుడు కార్తీక్ ప్రమాదవశాత్తు వాగులో జారి పడి మృతి చెందినట్లు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగిందని అన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇస్తూ 5000 వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం వెంట పాటు కత్తి రమేష్, కొమ్ము మల్లయ్య, చిర్రం పోషం, నారా తిరుపతి, ముదిగిరి రాజయ్య, చిర్రం పర్వతాలు తదితరులు ఉన్నారు.

# ఏ బిడ్డా ఇది నా అడ్డా..

**దారిని కబ్జా చేసి బెదిరింపులకు పాల్పడుతున్న మంత్రి అనుచరుడు**

**పిర్యాదు చేసినా స్పందించని అధికారులు**

**చెన్నూరు అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):** దారిని కబ్జా చేసి ఏకంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ పరిధి పద్మనగర్ కాలనీలోని వాటర్ ట్యాంకు ఆవరణలో ఓ మట్టి రోడ్డును పట్టణానికి చెందిన మంత్రి ముఖ్య అనుచరుడు ప్లాట్ల రూపంలో అమాయక ప్రజలకు అమ్మడమే కాకుండా, వాటర్ ట్యాంకును అనుకొని ఓ అక్రమ నిర్మాణం చేపట్టడం స్థానికంగా చర్చనీయాంశం అయింది. ఇదేంటని ప్రశ్నించిన సమీప వాసుల పట్ల బెదిరింపులకు పాల్పడుతున్నాడని, అతగాడు రోడ్డుపైనే అక్రమ నిర్మాణం చేపడుతుండగా మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేసినప్పటికీ వారు స్పందంచలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మంత్రి తన నియోజకవర్గంలో అక్రమాలకు తావివ్వబోమని పలుమార్లు బహిరంగ ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఆయన అనుచరులే ప్రభుత్వ స్థలాలపై కన్నేసి కబ్జాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిపై మంత్రి దృష్టి సారించడమే కాకుండా పద్మనగర్ కాలనీలోని రోడ్డుపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



## జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు సీఐ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్న డి.ఎస్.పి వహీద్ ఉద్దీన్

**సిర్పూర్ (టి) అక్టోబర్ 30, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండలంలో ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు,సిఐ ప్రేమ్ కుమార్ ఆధ్వ ర్యంలో పోలీస్ అమరవీరుల స్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ ఘన నివాళులు అర్పించి నిర్వహించిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్న డి.ఎస్.పి, వహీదోద్దీన్ సీఐలు కుమార స్వామి,సంతోష్ కుమార్, ప్రేమ్ కుమార్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, చిన్నారు లతో కలిసి పచ్చ జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించిన డిఎస్పి వహీదోద్దీన్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్క రించుకొని సైకిల్ ర్యాలీలో చిన్నా రులు,విద్యార్థులు, పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు.పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై,సైకిల్ ర్యాలీ లారీ చౌరస్తా,రాజీవ్ గాంధీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా,వీధుల గుం డా కొనసాగిస్తూ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు.ఈ ర్యాలీ సైకిలింగ్ రైడర్స్తో కల్సి పోలీస్ అమర వీరులకుజోహార్,జోహర్లు,అంటూ నినాదాలు చేస్తు రైడర్స్ను ఉత్స హ పర్చారు. అనంతరం డిఎస్పి వహీదుద్దీన్ మాట్లాడుతూ! పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు.వారి సేవలను కొనియాడుతూ పోలీస్ అమరవీరుల స్మరించుకున్నామని అన్నారు. పోలీస్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారు విధి నిర్వహణ నిత్య జీవి తంలో చేసిన సేవలను మరువ లేమని అన్నారు. పారదర్శకతతో జవాబుదారీతనంతో విధి నిర్వహ



ణలో ప్రాణాలు కోల్పోవడం బాధా కరమని అన్నారు వారి లేని లోటు ను జీర్ణించుకోలేమని అన్నారు. త్యాగాలు మరువలేనివని అన్నా రు. వారు శాశ్వతంగా మాతో లేనప్పటికీ చిరకాలం మా మది లోనే నిలిచి ఉంటారని అన్నారు ఇది నిర్వహణలో అసాంఘిక శక్తు ల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బందిని స్మరించు కుం టూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీస్ అమరవీరుల దినోత్స వాన్ని ఘనంగా జరుపుకుంటా మని అన్నారు.ప్రజాశాంతి భద్ర తలను కాపాడడంలో గ్రామాల్లో అసాంఘిక కార్యకర్తలనునిర్మూ లించడంలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజలతో మమేకమై తసంబంధా లు నెలకొల్పి సామాజిక సేవలో పోలీసులు ముందుండి విధులు నిర్వహిస్తున్నారని డీఎస్పీ వహీ దుద్దీన్ అన్నారు.

## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్



**సిర్పూర్ (టి) అక్టోబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియో జకవర్గ ఎమ్మెల్యే ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి జూపల్లి కృష్ణా రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కులతో కలిసి పాల్గొన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఎమ్మెల్సీ దండే విట్టల్ తో పాటు సిర్పూర్(టి) కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్,సోహెల్ అహ్మద్,ఇర్ల సత్యనారాయణ, నహీర్ అలీ ఉపఎన్నికల ప్రచారం లో భాగంగా జూబ్లీహిల్స్ నియో జకవర్గం ఎర్రగడ్డ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకై తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ప్రచారం నిర్వ హించారు.అట్టిసందర్భంలో ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దం డే విఠల్ మాట్లాడుతూ జూబ్లీహి ల్స్ నియోజకవర్గంఅభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి నవీ న్ యాదవ్ ను గెలిపించాలని, నవీన్ యాదవ్కు ఒక అవకాశం ఇచ్చి మీ విలువైన ఓటుతో వేసి ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధు లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుకు 'కపాస్' కష్టాలు

ఆసిఫాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఫోన్ సిగ్నల్స్ సరిగా పనిచేయవు. పింఛన్లు, రేషన్ బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వ సిబ్బంది, డీలర్లు అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పత్తిని ప్రధాన పంటగా రైతులు సాగు చేసుకుంటున్నారు. జిల్లాలోని ఆసిఫాబాద్, తిర్యాణి, వాంకిడి, బెజ్జూరు, చింతలమానేపల్లి, కెరమెరి, జైనూర్ లాంటి మారుమూల ప్రాంతాల్లో కపాస్ కిసాన్ యాప్లో స్లాట్బుక్ చేసుకోవడమనేది రైతులకు పరీక్షలా మారనుంది. వ్యవసాయ అధికారులు కపాస్ కిసాన్ యాప్పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా యాప్పై సరైన అవగాహన కలగడంలేదని రైతులు పేర్కొంటున్నారు. మారుమూల ప్రాంతాల్లో అనేక మంది నిరక్షరాస్యులైన రైతుల వద్ద స్మార్ట్ ఫోన్లు కూడా లేకపోవడంతో స్లాట్ బుకింగ్ రైతులకు మరింత ఇబ్బందికరంగా మారే అవకాశాలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లావ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు కపాస్ కిసాన్ యాప్పై సరైన అవగాహనలేక అనేక మంది రైతులు స్లాట్ బుకింగ్ చేయలేక పత్తి విక్రయించలేని పరిస్థితి నెలకొందని కొత్తగా ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# మహిళలను వేదిస్తే ఉపేక్షించేది లేదు

**- రాజేందర్, ఎస్సై కోటపల్లి**



**చెన్నూరు అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):** మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వేధింపులకు గురి చేయడం వంటి చర్యలను ఉపేక్షించేది లేదని కోటపల్లి ఎస్సై రాజేందర్ పేర్కొన్నారు. ఇటీవలే మండలంలోని వెంచపల్లి గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమ పేరుతో వేధిస్తున్న ఆలుగామ గ్రామానికి చెందిన అంబాల సాయి కుమార్ అనే యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన తెలిపారు. యువతిని బ్లాక్ మెయిల్ చేయడంతో పాటు ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తూ గ్రామంలో పోస్టర్లు అంటించగా యువతి పిర్యాదు మేరకు విచారణ జరిపి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. మహిళలను గౌరవించడం మన సాంప్రదాయమని, దానిని మరిచి వారిని వేధించడం, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం సబబు కాదని, అలాంటి చర్యలకు పాల్పడేవారెంతవారైనా చట్టపరమైన చర్యలు తప్పవని, వేధింపులకు గురయ్యే మహిళలు ధైర్యంగా డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజేందర్ పేర్కొన్నారు.

# బెజ్జూర్ లో 63 మంది లబ్ది దారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

**సిర్పూర్ (టి) అక్టోబర్ 30, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని బెజ్జూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన 63 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను రైతు వేదికలో పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా సిర్పూర్(టి) ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరిబాబు మాట్లాడుతూ లబ్దిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులు మొదలు చేయాలని 45 రోజుల్లోపు బేస్మెంట్ పూర్తి చేయని పక్షంలో వారి ఇంటి మంజూరు పత్రాలు రద్దుచేసి మరొకరికి మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్, తహసిల్దార్ రామ్ మోహన్ రావు ,పంచా యతీ కార్యదర్శులు, భాజాపా మండల అధ్యక్షులు జాడి తిరుపతి, మాజీ ఎంపిపి కొప్పుల శంకర్,రాజారాం, వసీ ఉల్లఖాన్, భిక్షపతి,రాకేష్,దిగంబర్, తిరుపతి గౌడ్, రమేష్,బాలకృష్ణ, తిరుపతి, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.